APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి సంపుటి 20 సంచిక 59 మంగళవారం 17 2026 పేజీలు 8 వెల- 5 రూ



## అండాల అక్రమ సేకరణ కేసు..



## సమాజంలోని ప్రతి పేదవాడికి విద్య, వైద్యం, కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**చేయూత పింఛన్లతో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా**

**అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు**

**రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**



సంగారెడ్డి **నీలగిరి వార్త**

-సమాజంలోని ప్రతి పేదవాడికి విద్య, వైద్యం, సామాజిక భద్రత కల్పించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా సామాజిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేయూత పింఛన్లను

మంజూరు చేస్తోందని తెలిపారు.సోమవారం అందోల్ మండలం సంగుపేట ఎక్స్ రోడ్డులోని శ్రీలక్ష్మీదేవి గార్డెన్స్‌లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## తెలంగాణలో విద్యుత్ కోతలు ఉండొద్దు..

- విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా నిరంతర సరఫరా ఉండాలి
- రబీ సీజన్‌లో రైతులు, ప్రజలకు 24 గంటల విద్యుత్ అందించాలి
- ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు
- అక్టోబర్ 16న రికార్డు స్థాయిలో 20,018 మెగావాట్ల విద్యుత్ డిమాండ్
- గతేడాది నవంబర్‌తో పోలిస్తే గణనీయంగా పెరిగిన విద్యుత్ వినియోగం
- జలవిద్యుత్ ఉత్పత్తిలో 4,000 మెగావాట్ల కొరత



హైదరాబాద్, **నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రబీ సీజన్‌లో రైతులు, ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ అందించాలని, ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు.అక్టోబర్ 16న రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 20,018 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైందని, వరుసగా రెండో రోజు కూడా 20,003 మెగావాట్ల డిమాండ్ వచ్చినట్లు తెలిపారు. గతేడాది నవంబర్ 16న 8,522 మెగావాట్లుగా ఉన్న డిమాండ్ ఈ ఏడాది 12,802 మెగావాట్లకు పెరిగిందన్నారు. చారిత్రాత్మక స్థాయిలో డిమాండ్ పెరిగినప్పటికీ సమర్థంగా విద్యుత్ సరఫరా చేసిన అధికారులను అభినందించారు.

వర్షాభావ పరిస్థితుల కారణంగా జలవిద్యుత్ ఉత్పత్తిలో 4,000 మెగావాట్ల కొరత ఏర్పడిన నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. అవసరమైన విద్యుత్‌ను ముందుగానే సమకూర్చుకోవాలని ఆదేశించారు.

## చెరువులు, నాలాల బఫర్ జోన్లలో యథేచ్ఛగా నిర్మాణాలు!

**- హైడ్రా ప్రజావాణికి 54 ఫిర్యాదులు.. ఆక్రమణలపై చర్యలకు కమిషనర్ ఆదేశాలు**

**- గాజులరామారం, శంబీపూర్, మల్లంపేట చెరువుల పరిరక్షణకు వినతులు**



హైదరాబాద్, **నీలగిరి వార్త**

నగరంలో చెరువులు, నాలాలు, వరద కాలువల ఆక్రమణలు కొనసాగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువుల బఫర్ జోన్లలో నిర్మాణాలు చేపడుతూ క్రమంగా ఎఫ్‌టీఎల్ పరిధిలోకి చొచ్చుకెళ్తున్నారని, దీంతో జలవనరులు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హైడ్రా ప్రజావాణిలో పలువురు ఫిర్యాదు చేశారు. భవిష్యత్తులో ఆక్రమణలకు అవకాశం లేకుండా చెరువుల హద్దులను నిర్ధారించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. సోమవారం నిర్వహించిన హైడ్రా ప్రజావాణికి మొత్తం 54 ఫిర్యాదులు అందాయి. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. గూగుల్, శాటిలైట్ చిత్రాలను పరిశీలించి సమస్యల పరిష్కార బాధ్యతలను సంబంధిత

అధికారులకు అప్పగించారు. చెరువులు, నాలాల ఆక్రమణలతో పాటు వరద కాలువలను సైతం ఆక్రమిస్తున్నారని, ఫలితంగా వర్షాకాలంలో తమ నివాస ప్రాంతాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఫిర్యాదుదారులు ఆవేదన వ్యక్తం చేశారు.

## బంగాళాఖాతంలో 'అక్వాన్' తుపాను

- తుపాను ముప్పపై ఏపీఎస్‌పీడీసీఎల్ అప్రమత్తం
- విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు
- లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపునకు ఆదేశాలు
- వాలిన స్తంభాల మరమ్మతులు.. వదులుగా ఉన్న వైర్ల బిగింపు
- ప్రతి సబ్ డివిజన్‌లో అదనపు విద్యుత్ స్తంభాల నిల్వ
- పోల్ డిగ్గర్లు, జేసీబీలతో సహాయక బృందాలు సిద్ధంలిలి
- తుపాను ప్రభావం తగ్గేవరకు విద్యుత్ సిబ్బందికి సెలవులు రద్దు
- అంతరాయం ఏర్పడితే వెంటనే సరఫరా పునరుద్ధరణకు ఆదేశాలు
- క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణకు సీఎండీ సూచనలు

విశాఖపట్నం: **నీలగిరి వార్త**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుపానుగా బలపడింది. దీనికి ఇప్పటికే 'అక్వాన్'గా నామకరణం చేశారు. ప్రస్తుతం గంటకు 10 కిలోమీటర్ల వేగంతో కదులుతున్న ఈ తుపాను రేపు సాయంత్రానికి తీవ్ర తుపానుగా, గురువారం ఉదయానికి అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.అయితే ఈ తుపాను శుక్రవారం మధ్యాహ్నానికి నెల్లూరు--తుని మధ్య తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించారు. తీరం దాటే సమయంలో గంటకు 120-130 కిలోమీటర్ల వేగంతో, గరిష్ఠంగా 145 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. తుపాను ప్రభావంతో గురు, శుక్రవారాల్లో కోస్తాంధ్రలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని తెలిపారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని హెచ్చరించారు.

తీర ప్రాంత ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం 112, 1070, 18004250101 నంబర్లను సంప్రదించాలని, సమస్యల పరిష్కారం కోసం 'మన మిత్ర' వాట్సాప్ నంబర్ 9552300009కు సమాచారం అందించాలని కోరారు.




## రొయ్య రైతుల పేరుతో జగన్‌ది కపట ప్రేమ

- రైతుల కష్టాలను రాజకీయాలకు వాడుకోవడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం
- తుఫాను బాధిత ఆక్వా రైతులకు అండగా కూటమి ప్రభుత్వం
- 1,071 మంది రైతులకు చెందిన 1,720.90 హెక్టార్లలో పంట నష్టం గుర్తింపు
- రూ.3.96 కోట్ల పరిహార ప్రతిపాదనలు కేంద్రానికి పంపించాం
- 75 వేల ఆక్వా విద్యుత్ కనెక్షన్లకు రూ.1,300 కోట్ల రాయితీ
- అర్హులైన ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే సరఫరా
- అంతర్జాతీయ మార్కెట్ ధరల హెచ్చుతగ్గులకు ప్రభుత్వాన్ని బాధ్యులను చేయడం సరికాదు
- రైతులకు మెరుగైన ధరలు, సాగు వ్యయం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం
- అసత్య ప్రచారాలతో రైతుల్లో భయాందోళనలు సృష్టించవద్దు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**-రైతుల కష్టాలను రాజకీయాలకు వాడుకోవడం జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం**

**-తుఫాను బాధిత ఆక్వా రైతులకు అండగా కూటమి ప్రభుత్వం**

**-మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**





అమరావతి, **నీలగిరి వార్త**రొయ్య రైతులపై కపట ప్రేమ ఒలకబోస్తూ గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్ కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారానికి తెరలేపారని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా మండిపడ్డారు. ఆర్నాబ్, మురసు తుఫానులతో 1,071 మంది ఆక్వా రైతులకు చెందిన 1,720.90 హెక్టార్లలో నష్టాన్ని గుర్తించి, ఎన్డీఆర్ఎఫ్ నిబంధనల ప్రకారం రూ.3.96 కోట్ల నష్టం అంచనా వేసి కేంద్రానికి పరిహార ప్రతిపాదనలు పంపామని తెలిపారు. తుఫానులకు ముందే రైతులను అప్రమత్తం చేసి నష్టనివారణ చర్యలు చేపట్టామని, ఇన్ని చర్యలు తీసుకుంటుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సాక్షి ఎలా రాస్తుందని ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలో 100 కౌంట్ రొయ్యల ధర కిలో రూ.200 నుంచి రూ.210 పరిధిలో ఉండగా, ఈ ఏడాది సెప్టెంబర్‌లో రూ.280కి చేరిన విషయం జగన్‌కు, సాక్షికి కనిపించలేదా అని మంత్రి నిలదీశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్, సరఫరా, ఎగుమతుల పరిస్థితులతో ధరల్లో హెచ్చుతగ్గులు వస్తాయని, ప్రపంచ మార్కెట్ పరిస్థితులకు రాష్ట్ర ప్రభుత్వాన్ని బాధ్యులను చేయడం రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమన్నారు. రైతులకు మెరుగైన ధరలు అందించేందుకు ఫార్మ్‌గేట్ ప్రైస్ మానిటరింగ్ కమిటీ ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నామని, మేత ధరలపై ప్రతి 45 రోజులకు రైతు సంఘాలు, కంపెనీలతో సమీక్షిస్తున్నామని తెలిపారు.





## జగన్ అండ్ కో అవినీతి, అక్రమాలపై వెబ్‌సిరీస్ తీస్తే అంతం ఉండదు: మంత్రి

3లో

# ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు కొత్త డీజీ..

## బాధ్యతలు చేపట్టిన సౌమ్య మిశ్రా



హైదరాబాద్, నవంబరు 16 ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా ఈరోజు (సోమవారం) హైదరాబాద్ లక్డీకాపూల్‌లోని మహిళా భద్రతా విభాగం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. మహిళలు, చిన్నారుల భద్రత, రక్షణ, సాధికారతకు మరింత ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. స్త్రీల భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. కమ్యూనిటీ భాగస్వామ్యం, జెండర్ సెన్సిటైజేషన్‌పై దృష్టిసారిస్తామని వెల్లడించారు.
మహిళలపై హింస, వేధింపుల నివారణకు సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే అమలవుతున్న మహిళా భద్రతా కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. మహిళలు, చిన్నారులు గౌరవంగా, భద్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవించే సమాజ నిర్మాణానికి కృషి చేస్తానని సౌమ్య మిశ్రా పేర్కొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు ప్రత్యేక ఏర్పాట్లు.. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



విజయవాడ, నవంబర్ 16: ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించే పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. జిల్లాలో 50 సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని, ఆయా గ్రామాల్లో పోలీసులతో కవాతు నిర్వహిస్తామని కలెక్టర్ వెల్లడించారు.ఈ నేపథ్యంలో కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడారు. 'ఎన్టీఆర్ జిల్లాలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోంది. జిల్లాలో 280 గ్రామ పంచాయతీలు.. 3,280 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఎన్నికల విధుల్లో 9,700 మంది సిబ్బంది పాల్గొంటారు. మొదటి విడతలో నందిగామ, జగ్గయ్యపేటలో ఎన్నికలు నిర్వహించగా.. రెండో విడతలో తిరువూర్ ప్రాంతంలో ఎన్నికలను నిర్వహిస్తాం. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. జిల్లా వ్యాప్తంగా 50 సమస్యాత్మక గ్రామాలను గుర్తించాం. ఆయా గ్రామాల్లో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశాం. బ్యాలెట్ పేపర్ల ముద్రణకు ముందుగానే చర్యలు చేపట్టాం. సర్పంచ్ ఎన్నికలకు పింక్ కలర్ బ్యాలెట్ పేపర్‌ను నిర్ణయించగా.. వార్డు సభ్యుల ఎన్నికలకు వైట్ కలర్ బ్యాలెట్ పేపర్ ఉంటుంది' అని కలెక్టర్ పేర్కొన్నారు


# అమితాబ్ బచ్చన్, ఆయన కుమారుడు అభిషేక్ బచ్చన్‌కు సోషల్ మీడియాలో బెదిరింపులు



ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్, ఆయన కుమారుడు అభిషేక్ బచ్చన్‌కు సోషల్ మీడియాలో బెదిరింపులు ఎదురయ్యాయి. బుల్లెట్ ప్రూఫ్ అద్దాలు మిమ్మల్ని కాపాడలేవంటూ గోల్డీ ధిల్లాన్ పేరిట సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్టు ప్రత్యక్షమైంది. ముంబైలో అమితాబ్‌ను టార్గెట్ చేసిన ఇద్దరు నిందితులను ధిల్లీ పోలీసులు అరెస్టు చేసిన నేపథ్యంలో ఈ పోస్టు ప్రస్తుతం కలకలం రేపుతున్నాయి. అయితే, ఈ పోస్టు గోల్డీ ధిల్లాన్ పెట్టాడా? లేదా? అన్నది పూర్తిస్థాయిలో నిర్ధారణ కావాల్సి ఉంది.వికాస్ ఠాకూర్, దీపక్ సింగ్‌లను అరెస్టు చేసినంత మాత్రాన తమ ప్లాన్‌పై ఎలాంటి ప్రభావం పడదనే హెచ్చరికలు ఆ పోస్టులో ఉన్నాయి. తమ గ్యాంగ్‌కు చెందిన 200 మంది ఇంకా ముంబైలో క్రియాశీలకంగానే ఉన్నారన్న వార్నింగ్ కనిపించింది. సిక్కు మతస్తులకు వ్యతిరేకంగా మాట్లాడే వారికి ఆ పోస్టులో గట్టి హెచ్చరికలు జారీ చేశారు. అమితాబ్, ఆయన కుమారుడు అభిషేక్ బచ్చన్‌ల పేర్లను ప్రత్యేకంగా పేర్కొన్నారు. బుల్లెట్ ప్రూఫ్ అద్దాలు కూడా కాపాడలేవని హెచ్చరించారు. పోస్టులో 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల ప్రస్తావన కూడా ఉంది. నాటి హింసకు కారణమైన వారిని క్షమించే ప్రసక్తే లేదని నిందితులు హెచ్చరించారు. 'వాళ్లు ఎన్ని బుల్లెట్ ప్రూఫ్ గదులను నిర్మించుకున్నా కాల్చిపారేస్తాం' అన్న వార్నింగ్ కలకలం రేపుతోంది.గత నెలలో ముంబైలోని అమితాబ్ ఇంటిని టార్గెట్ చేస్తూ మూడు ఈమెయిల్స్ వచ్చాయి. బాంబులతో పేల్చేస్తామంటూ నిందితులు బెదిరింపులకు దిగారు. ఈ క్రమంలో శనివారం ధిల్లీ పోలీసులు బిష్ణోయ్‌గ్యాంగ్‌కు చెందిన వికాస్ ఠాకూర్, దీపక్ సింగ్ అనే షూటర్లను అదుపులోకి తీసుకున్నారు. అమితాబ్ బచ్చన్‌తో పాటు ధిల్లీకి చెందిన ఓ వ్యాపారిని వారు టార్గెట్ చేసుకున్నారని చెప్పారు. ఈ క్రమంలో ఇప్పటికే అమితాబ్ బచ్చన్ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

# అండాల అక్రమ సేకరణ కేసు..





హైదరాబాద్, నవంబరు 16
కొంతమంది మహిళల నుంచి అండాలను అక్రమంగా సేకరించిన కేసులో సంచలన విషయాలను మల్కాజ్‌గిరి సీపీ సుమతి వెల్లడించారు. ఈ కేసులో మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో నమోదైన మూడు కేసుల ఆధారంగా దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. ఈరోజు (సోమవారం) మల్కాజ్‌గిరిలోని తన కార్యాలయంలో మీడియాతో సీపీ సుమతీ మాట్లాడారు. అండాల సేకరణ కేసులో బాధితులకు గాంధీ ఆస్పత్రిలో చికిత్స అందించామని చెప్పుకొచ్చారు. కోర్టు అనుమతి ఇస్తే వాళ్ల స్టేట్‌మెంట్లు రికార్డు చేసి తదుపరి విచారణకు ముందుకెళ్తామని పేర్కొన్నారు. బాధితులు ఇచ్చే స్టేట్‌మెంట్ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే జిల్లా వైద్యశాఖ అధికారులతో కలిసి పని చేస్తున్నామని అన్నారు. బాధితులకు, ఆస్పత్రులకు మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలను కూడా పరిశీలిస్తామని తెలిపారు.
24 ఫెర్టిలిటీ సెంటర్లకు నోటీసులు ఇచ్చామని, 17 ఫెర్టిలిటీ సెంటర్లతో ఆర్థిక లావాదేవీలు జరిగినట్లుగా తమ దర్యాప్తులో తేలిందని సీపీ సుమతీ పేర్కొన్నారు. కస్టడీలోకి తీసుకున్న నిందితులను వేర్వేరుగా ఉంచి విచారించామని చెప్పారు. నిందితుడు ప్రవీణ్ 120 నకిలీ ఆధార్ కార్డులను తయారు చేసినట్లుగా గుర్తించామన్నారు. కస్టడీ విచారణలో నిందితుల నుంచి పలు కీలక విషయాలను రాబట్టామని తెలిపారు. ఏజెంట్లు, డోనర్లు రిక్రూట్‌మెంట్ ఏ విధంగా చేస్తారనే విషయాలను నిందితుల నుంచి సేకరించామని చెప్పారు. ఇప్పటివరకు జరిగిన దర్యాప్తులో ఏఆర్టీ ఫెర్టిలిటీ, పలు ఐవీఎఫ్ సెంటర్లు రూల్స్ ఫాలో కాలేదనే విషయాన్ని గుర్తించామని అన్నారు.
ఈ కేసులో ఎవరినీ వదలిపెట్టేది లేదు..
డాక్యుమెంట్ ఫ్యాబ్రికేషన్‌పైన దృష్టి పెడతామని సీపీ సుమతీ తెలిపారు. బాధితుల్లో రిపీటెడ్ డోనరులను గుర్తించాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ కేసులో ఎవరినీ వదలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. నిందితుల బ్యాంకు స్టేట్‌మెంట్లను పరిశీలించామని తెలిపారు. బాధితుల రిక్రూట్‌మెంట్ హైదరాబాద్ కేంద్రంగా జరిగిందా, ఇతర రాష్ట్రాల్లో జరిగిందా..? అనే విషయాలను దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఏఆర్టీ సెంటర్ల లైసెన్సులు ఏ రాష్ట్రంలో రిజిస్టర్ అయి ఉన్నాయనే విషయంపై తాము దర్యాప్తు చేస్తున్నామని సీపీ సుమతీ పేర్కొన్నారు.

# జగన్ అండ్ కో అవినీతి, అక్రమాలపై వెబ్‌సిరీస్ తీస్తే అంతం ఉండదు: మంత్రి




అమరావతి, నవంబరు 16):: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అండ్ కో అవినీతి, అక్రమాలపై వెబ్‌సిరీస్ తీస్తే దానికి అంతం ఉండదని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డితో పాటు ఆయన చుట్టూ ఉన్న వారి అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతోందని పేర్కొన్నారు. గతంలో తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని సూట్‌కేస్ కంపెనీలను ఆయన సృష్టించారని ధ్వజమెత్తారు. ఈరోజు (సోమవారం) అమరావతి వేదికగా మీడియాతో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడారు.

గతంలో సీఎంవోలో కీలకంగా పనిచేసిన వ్యక్తుల వద్ద రూ.వందల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి..? అని ప్రశ్నించారు.కేవలం రూ.2 లక్షల జీతం తీసుకునే వారికి భార్యలు, బంధువుల పేరున వందల కోట్ల ఆస్తులు ఎక్కడివి..? అని మంత్రి కొల్లు రవీంద్ర నిలదీశారు. టిఫిన్ బండి నడిపిన వ్యక్తికి రూ.వందల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో ప్రజలు గమనించాలని అన్నారు. మద్యం, మైనింగ్, భూముల దోపిడీ ద్వారా ప్రజాధనాన్ని విదేశాలకు జగన్ అండ్ కో తరలించారని ఆరోపించారు. దోచుకున్న సొమ్మును సౌతాఫ్రికా, ఫిలిప్పీన్స్, థాయిలాండ్, మలేషియా దేశాల్లో పెట్టుబడులుగా పెట్టారని మండిపడ్డారు. విదేశాలకు తరలించిన డబ్బును సాఫ్ట్‌వేర్ కంపెనీల పేరుతో మళ్లీ వెనక్కు తెచ్చుకుంటున్నారని ఆరోపించారు.ఎన్నికల్లో వైసీపీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదు..'జే బ్రాండ్స్' మద్యంతో 30 వేల మంది ఆడబిడ్డల తాళిబొట్లును తెంపారని మంత్రి దుయ్యబట్టారు. నాసిరకం మద్యం వల్ల కిడ్నీ, లివర్ వ్యాధులతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు. సొంత తల్లిని, చెల్లిని జగన్ ఇంట్లోంచి పంపేశారని ఆగ్రహించారు. గతంలో ఓబులాపురం గనుల విషయంలో తాము చెప్పినట్లుగానే నేడు జడ్జిమెంట్ వచ్చిందని ప్రస్తావించారు. ప్రజల ఆగ్రహం వల్లే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు.

# ఎన్నికల సంఘానికి 48 ప్రశ్నలు..

## సుప్రీంకోర్టును ఆశ్రయించిన రాహుల్ గాంధీ

ఢిల్లీ, నవంబర్ 16: దేశవ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఏకపక్ష నిర్ణయాలు జరిగాయని, భారీ ఎత్తున ఓట్లను తొలగించారని ఆరోపిస్తూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర విపక్ష నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘానికి 48 రాతపూర్వక ప్రశ్నలు సంధించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ వారు అత్యున్నత న్యాయస్థానంలో తాజాగా పిటిషన్ దాఖలు చేశారు.పిటిషనర్ల ఆరోపణ: ప్రధాన ఎన్నికల కమిషనర్ మిగిలిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషిల ప్రమేయం లేకుండానే కమిషన్‌కు ఉన్న ఉమ్మడి అధికారాలను ఏకపక్షంగా వినియోగించారా అన్నదే ఈ వివాదంలో కీలకమని రాహుల్ గాంధీ తదితరులు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై ముగ్గురు కమిషనర్లు స్వయంగా ప్రమాణపత్రాలుదాఖలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈసీఐ వాదన: అక్టోబర్ 26న, తిరిగి నవంబర్ 14న డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ భాను ప్రకాశ్ ఏటూరు ద్వారా సుప్రీంకోర్టులో దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్లలో.. ముగ్గురు సభ్యుల కమిషన్ ఏకగ్రీవ నిర్ణయం మేరకే ూ×= ఉత్తర్వులు జారీ అయ్యాయని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. విపక్షాల కౌంటర్: ఈసీఐ కేవలం మాటల ద్వారానే వాదిస్తోందని, తమ వాదనకు మద్దతుగా కనీసం ఫైల్ నంబర్లు, తేదీలు, సమావేశపు మినిట్స్ వంటి అధికారిక రికార్డులను బయటపెట్టడం లేదని పిటిషనర్లు విమర్శించారు. పైగా, దేశవ్యాప్త ూ×= నిర్వహణపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆగస్టు 2025లో ఈసీఐ అధికారులే స్వయంగా ఒక సమాచార హక్కుదరఖాస్తుకు బదులిచ్చిన విషయాన్ని వారు కోర్టు దృష్టికి తెచ్చారు.
సుప్రీంకోర్టు నిబంధనలు-2013 ప్రకారం పది విభాగాల్లో మొత్తం 48 ప్రశ్నలను ఈసీఐకి సంధించేందుకు పిటిషనర్లు అనుమతి కోరారు. అందులో ప్రధానమైనవి:కమిషనర్ల అభ్యంతరాలు: ఫిబ్రవరి 2025 నుంచి అక్టోబర్ 2026 మధ్య కాలంలో ఫారం-6 (ఖీశీతీఎ 6), లేదా కోర్టు అప్పీళ్ల విషయంలో ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి ఏవైనా రాతపూర్వక అభ్యంతరాలు, భిన్నాభిప్రాయాలు నమోదు చేశారా? అన్న వివరాలను వెల్లడించాలని కోరారు.డేటాబేస్ యాక్సెస్, తొలగింపులు: ఓటర్ల జాబితా డేటాబేస్‌లో మార్పులు చేసే అవకాశం ప్రైవేట్ కాంట్రాక్టర్లు లేదా వెండర్లకు ఉందా? ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లఉత్తర్వులు లేకుండానే సామూహికంగా ఓట్ల తొలగింపు జరిగిందా? యాక్సెస్ ఆడిట్ నిర్వహించాలన్న డాక్టర్ వివేక్ జోషి




ప్రతిపాదనపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అన్న విషయాలపై ఈసీఐ డైరెక్టర్ జనరల్ (ఐటీ) స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.వాట్సాప్ ఆమోదాలు.. రాష్ట్రాల వారీ డేటా: ఆన్‌లైన్ ఫారం-6లో కొత్త డిక్లరేషన్ చేర్చడానికి ఎవరు అనుమతించారు? ముసాయిదా, తుది జాబితాల నుంచి తొలగించిన ఓటర్ల రాష్ట్రాల వారీ డేటా ఏమిటి? అత్యవసర ఆమోదాలను వాట్సాప్ లేదా వ్యక్తిగత ఇమెయిల్ల ద్వారా పొందారా? అన్న వివరాలను అడిగారు.
పుట్టస్వామి తీర్పు ప్రస్తావన
ఒక సాంకేతిక వ్యవస్థను నిర్వహిస్తున్న సంస్థ వద్ద మాత్రమే ఉండే కీలక వాస్తవాలు రాజ్యాంగపరమైన సవాలుకు కేంద్రబిందువుగా మారినప్పుడు, ఆ అధికారులను నిర్దిష్ట ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కోర్టు ఆదేశించవచ్చంటూ గతంలో జస్టిస్ కె.ఎస్. పుట్టస్వామి కేసులో రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును పిటిషనర్లు ఉదహరించారు.

# ఘనంగా సూర్య
# ది గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవం..







కొండాపూర్ నీలగిరి వార్త.. సూర్య ది గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను 'ఏకత్వం' థీమ్తో మాదాపూర్ లోని శిల్పకళా వేదికలో ఘనంగా నిర్వహించారు. వార్షిక వేడుకలకు విశ్రాంత ఐఏఎస్ అధికారులు ఎస్ నర్సింగ్ రావు, ఎంజీ గోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 2026-27 విద్యా సంవత్సరంలో కళలు, క్రీడలు, సాహిత్య రంగాల్లో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల కృషి చేస్తోందని యాజమాన్యం పేర్కొంది. అనంతరం వేడుకల్లో భాగంగా విద్యార్థులు సంగీతం, నృత్యం, నాటక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ రావు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రతినిధులు బీ దామోదర్రావు, వ్యవస్థాపక ట్రస్టీ బీ నర్సింగ్రావు, చైర్మెన్ బీఏ లక్ష్మీ ధరిత్రి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దొమ్మేరు సర్పంచ్ గెలుపుపై ధీమా

## - టీడీపీ, వైఎస్సార్సీపీ మద్దతుదారులు పోటాపోటీ నామినేషన్లు



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి కొవ్వూరు : కొవ్వూరు మండలం దొమ్మేరు మేజర్ పంచాయతీలో సోమవారం రెండవ రోజు నామినేషన్ల పర్వం కొనసాగింది. దొమ్మేరు పంచాయతీ కూటమి సర్పంచ్ అభ్యర్థిగా వాడవెల్లి సత్య చంద్రశేఖర్ 14 మంది వార్డు సభ్యులతో కలిసి భారీ ర్యాలీగా వచ్చి, పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట సొసైటీ అధ్యక్షులు గారపాటి వెంకటకృష్ణ, టీడీపీ నాయకులు కలగర సుబ్బారావు, మాజీ జెడ్పీటీసీ గారపాటి శ్రీదేవి తదితరులు ఉన్నారు. మరోవైపు వైఎస్సార్సీపీ పార్టీ నుండి దొమ్మేరు సర్పంచ్ అభ్యర్థిగా వర్రింకల పోసి బాబు నామినేషన్ వేశారు. ఆయన తన ప్యానెల్ సభ్యులతో కలిసి నామినేషన్ కేంద్రానికి వచ్చి అధికారులకు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైఎస్సార్సీపీ నాయకులు ముదునూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సోమ లక్ష్మి అధికారకంగా నియామక పత్రం అందించిన.

## భారత దేశ జాతీయ అధ్యక్షురాలు అల్కలాంబ.




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. హైదరాబాద్ గాంధీ భవన్ లో జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అల్కలంబ చేతుల మీదుగా నియామక పత్రం అధికారికంగా సోమ లక్ష్మి అందుకున్నరని వారు తెలిపారు, తెలంగాణ మహిళా కాంగ్రెస్ నూతన తెలంగాణ రాష్ట్ర కమిటీ 33 జిల్లాల అధ్యక్షుల తో పాటు రాష్ట్ర కార్యవర్గంలో 11 మంది ఉపాధ్యక్షులుగా, 10 మంది ప్రధాన కార్యదర్శులుగా, 5 గురిని కార్యదర్శులకు అవకాశం కల్పించారని, హైదరాబాదు గాంధీభవన్లో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలశీబ, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, తెలంగాణ ఇన్చార్జ్ కమలాక్షి చేతుల మీదుగా మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నియామక పత్రం వారి చేతుల మీదుగా తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా సోమ లక్ష్మి తెలియజేశారు.

# తిరుమల తిరుపతి దేవ స్థానం
# సంకల్పంతో దాస సాహి త్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో..

## గోష్పాద క్షేత్రం వద్ద గోదార మ్మ తల్లికి హారతి కార్యక్రమం వైభవోపే తంగా జరిగింది.

## ..శాసనసభ్యులు ముప్పిడి వెంకటే శ్వరరావు







కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు: కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో పవిత్ర మైన గోదావరి మాతకు హారతి కార్యక్రమాన్ని ఎంతో పవిత్రముగా నిర్వహించడం జరిగిందని శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం తిరుమల తిరుపతి దేవస్థానం తరపున దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో గోదా వరి ప్రాంతంలో ప్రాముఖ్యత కలిగిన గోష్పాద క్షేత్రంలో పవిత్రమైన గోదా వరి మాతకు హారతి కార్యక్రమాన్ని ఎంతో పవిత్రముగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కొవ్వూరు గోక్ష్పాద క్షేత్ర ప్రాంతం లో ఉన్న ప్రజలందరూ ఇక్కడ జన్మించడం వారి పూర్వ జన్మస్మృ తముగా భావిస్తున్నానన్నారు. ఇటువంటి ప్రాంతంలో ఒక శాసన సభ్యుడిగా ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గోదావరి పుష్కరాలు గోష్పాద క్షేత్రం నుండే ప్రారంభం కావాలనే విధానం పుస్త కాల్లో చూడడం, పెద్దలు చెప్పగా వినడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి ఉన్న ప్రాముఖ్యతను అనంద తీర్థ స్వామి వారు వివరిం చిన విధానానికి ఎంతో సంతోషాన్ని ఇచ్చింద న్నారు. గోదావరి నది ఈ ప్రాంత ప్రజలకు త్రాగునీరుతో పాటు ఆహారాన్ని సమకూర్చేందుకు రైతాం గానికి సాగునీరు పవిత్ర గోదావరి నది జలాలను మనకెంతో ఉపయో గపడుతున్నా యన్నారు. పవిత్రమైన గోదావరి మాతకు తిరుమల తిరు పతి దాస సాహిత్య ప్రాజెక్టు వారు హారతి కార్యక్రమాన్ని ఎంతో ఘనం గా నిర్వహించడం, ఈ ప్రాంత విశిష్ట తను వచ్చిన భక్తులందరికీ తెలియ జేయడం పవిత్రమైన కార్యక్రమంగా భావిస్తున్నానన్నారు.. గత 16 సం వత్సరాలుగా దాస సాహిత్య ప్రాజెక్ట్ వారు పవిత్రమైన కొవ్వూరు గోష్పాద క్షేత్రం వద్ద గోదావరి మాతకు హారతి ఇవ్వడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అని అన్నారు. .ఆర్టీవో ఆనంద రావు మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన గోదావరి నదిని మనమందరం కాపాడుకోవాలని అన్నారు. పుణ్య కార్యక్రమమైన గోదావరి హారతికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఎంత సమ యం అయినా భక్తులు హారతిని కనులారా తిలకించడం జరిగింద న్నారు. తిరుమల తిరుపతి దేవ స్థానం నుంచి దాస సాహిత్య ప్రాజెక్టు వారు భగవంతుని ఉత్సవ మూర్తులను తెచ్చి హారతి కార్యక్ర మాన్ని ఆధ్యాత్మికతతో ఎంతో వైభ వంగా నిర్వహించడాన్ని మనమం దరం వీక్షించడం మన పూర్వజన్మ సుకృతముగా భావిస్తున్నానన్నారు.

దాస సాహిత్య ప్రాజెక్ట్ అధికారి పగడాల ఆనంద తీర్థ ఆచార్యులు మాట్లాడుతూ దేశంలో అన్ని నదులు కంటే గోదావరి నది ఎంతో ప్రాము ఖ్యత సంతరించుకుంద న్నారు. దక్షిణ గంగగా పిలవబడే పవిత్ర గోదావరి నదమ్మ తల్లికి తిరుమల తిరుపతి దేవస్థానం వారు అందించే ఆత్మీయ హారతి కార్యక్రమాన్ని దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణం పవిత్ర గోదావరి నది తీరం గోష్పాద క్షేత్రం నందు ఎం తో వైభవపాతంగా నిర్వహించుకు న్నామన్నారు. గోదావరి విశిష్టతను ఈ క్షేత్రానికి ఇంత ప్రాముఖ్యత రావడానికి గల కారణాన్ని ఆయన వివరిస్తూ గౌతమ్ మహర్షి నడయా డిన నెలగా ఈ క్షేత్రం ప్రాముఖ్యత చెందిందన్నారు.

కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి వారి దివ్య ఆశీస్సులతో దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గోదావరి హారతి కార్య క్రమాన్ని నిర్వహించుకున్నామన్నా రు. వేలాది సంఖ్యలో భక్తులు హారతి కార్యక్రమంలో పాల్గొన డం జరిగింద న్నారు.ఈ సందర్భముగా తొలుత సాంస్కృతిక కార్యక్రమాలు, స్వామివారి భజన బృందంతో గానామృత కార్యక్రమాలు అనంతరం కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణం తో పాటు గోదారమ్మకు హారతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఏ విధమైన అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా అధికారులు గోదావరి నదిలో పడవలపై గజతగాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేశారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో క్షేత్రాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. వివిధ శాఖల సమన్వయంతో హారతి కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించారు. హారతి కార్యక్రమానికి ఆర్డీవో కే ఆనందరావు ఎమ్మార్వో ఎం దుర్గాప్ర సాద్, అవంతి ఫీడ్స్అధినేత అల్లూరి ఇంద్ర కుమా ర్,మద్దిపట్ల శివరామకృష్ణ, , కూటమి నాయకులు వివిధ శాఖల అధికారులు భక్తులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

## ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు.

## ఈ నెల 19న అర్హులైన మహిళలకు చీరల పంపిణీ.

## మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క,వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, వారిని పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబం, గ్రామం, చివరకు దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి మండలం ,చింత నెక్కొండ గ్రామంలో రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా రూ.58.44 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారుల నిర్మాణ పనులకు పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి,నీటి సరఫరా , మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రహదారుల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో సంక్షేమ పథకాలు ఎక్కువగా పురుషుల పేర్లతో అమలయ్యేవని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మహిళలకు ప్రాధాన్యతనిస్తూ పథకాలను అమలు చేస్తోందని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరుతో మంజూరు చేయడం, సన్నబియ్యం పంపిణీ, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఇందుకు నిదర్శనమన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో స్వయం సహాయక సంఘాలకు ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల బ్యాంకు రుణాలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఇప్పటికే సుమారు రూ.70 వేల కోట్ల రుణాలను మహిళా సంఘాలకు అందించినట్లు గుర్తుచేశారు. మహిళలను కేవలం లబ్ధిదారులుగా కాకుండా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ బాధ్యతలను సైతం వారికి అప్పగిస్తూ ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నామని వివరించారు. ఈ నెల 19వ తేదీన అర్హులైన మహిళలకు చీరల పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు.

గతంలో పరిమిత వర్గాలకే అందిన సన్నబియ్యం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి విస్తరించిందని ఎంపీ పేర్కొన్నారు. రెండు విడతల్లో సుమారు 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, ఇందుకోసం రూ.40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. గతంలో ఉన్న పెన్షన్లకు అదనంగా కొత్తగా మరో 4.5 లక్షల పెన్షన్లు మంజూరు చేశామని చెప్పారు. ఒంటరి మహిళలు, వితంతువులు, పేద కార్మికులు, నేత కార్మికులు, దివ్యాంగులు సహా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రంపై సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పుల భారం మోపినప్పటికీ, ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ బడ్జెట్లో పెద్ద మొత్తాన్ని పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయిస్తున్నామని తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలతో రైతులకు అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు.ఈ నెల 19వ తేదీన లబ్ధిదారుల ఖాతాల్లో పెన్షన్ డబ్బులు జమ అవుతాయని ఎంపీ వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. గత పదేళ్లలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి అర్హ కుటుంబానికి ఇల్లు అందించేందుకు కృషి చేస్తోందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో అవినీతికి తావులేకుండా పనిచేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులను అభినందించారు.ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం వంటి పథకాలే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్తోనే రాజ్యాంగానికి రక్షణ అని, కేంద్రంలో 2029లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాల్సిన అవసరం ఉందని, అప్పుడే రాజ్యాంగ పరిరక్షణతో పాటు భావితరాల భవిష్యత్తుకు భరోసా ఉంటుందని అన్నారు. బీజేపీ పాలనలో ప్రజల ఓటు హక్కు, రాజ్యాంగ విలువలకు ముప్పు వాటిల్లుతోందని విమర్శించారు. ప్రజలు వాస్తవాలను గమనించి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, మార్కెంట్ కమిటి చైర్మెన్ పులి ప్రియాంక,వర్ధన్నపేట మునిసిపల్ చైర్మెన్ పాలకుర్తి సారంగపాణి గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాపవరం సర్పంచ్ బరిలో ఏపీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమర్జహా బేగ్



కొవ్వూరు నీలగిరి వార్త కొవ్వూరు నీలగిరి,కొవ్వూరు: ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కాపవరం మాజీ సర్పంచి అమర్జహా బేగ్ మహమ్మద్ సోమవారం కొవ్వూరు మండలం కాపవరం గ్రామ సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. దొమ్మేరులోని నామినేషన్ స్వీకరణ కేంద్రానికి ఆమె తన మద్దతుదారులు, కుటుంబ సభ్యులతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లారు. అక్కడ సర్పంచ్ అభ్యర్థితో పాటు 12 మంది వార్డు సభ్యులతో కలిసి అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా అమర్జహా బేగ్ మాట్లాడుతూ, గతంలో సర్పంచ్ గా పనిచేసిన అనుభవంతోనే మరోసారి ప్రజల ముందుకు వచ్చి పోటీ చేస్తున్నానని తెలిపారు. ప్రజలు తనను గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని, అందరి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా సేవ చేస్తానని పేర్కొన్నారు. తన మామ రఫీ ఉల్లా బేగ్ సుదీర్ఘ రాజకీయ అనుభవం, కుటుంబ సభ్యులు, గ్రామస్థుల సంపూర్ణ సహకారంతో ఈ ఎన్నికల్లో బరిలో నిలిచానని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం తనను, అలాగే వార్డు సభ్యులను అమూల్యమైన ఓట్లతో గెలిపించాలని ఆమె ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొవ్వూరు నియోజకవర్గ సమన్వయకర్త ఫసిఉల్లా బేగ్, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్ల పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు చేయాలి.

### జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో నిర్వహించనున్న చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు.ఈ నెల 17న (మంగళవారం) వరంగల్ ఎల్బీనగర్‌లోని ఏ1 కన్వెన్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం ఏర్పాట్లను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభా వేదిక, కుర్చీలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, పార్కింగ్ తదితర సౌకర్యాలు కల్పించాలని, వృద్ధులు, దివ్యాంగులతో పాటు లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొని లబ్ధిదారులకు చేయూత పెన్షన్లు పంపిణీ చేయనున్నారని తెలిపారు.వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, కార్యక్రమం విజయవంతానికి అవసరమైన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.

ఈ పర్యటనలో ఉప కమిషనర్ ప్రసన్నరాణి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సంజయ్ కుమార్, మాధవి లత, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ం

## ధ్యానంతో మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందించుకోవాలి

### కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విద్యార్థులు చదువుతో పాటు మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ధ్యానాన్ని నిత్యజీవితంలో భాగంగా అలవర్చుకోవాలని కాకతీయ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ సూచించారు.యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్--xxx ఆధ్వర్యంలో ధ్యానం ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమంతో పాటు ప్రత్యక్ష ధ్యాన సాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి అధ్యక్షత వహించారు.ఈసం నారాయణ మాట్లాడుతూ, ధ్యానం ద్వారా ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంతత పెంపొందుతాయని తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి మాట్లాడుతూ, విద్యార్థులు ఒత్తిడిని అధిగమించడానికి ప్రతిరోజూ కొంత సమయం ధ్యానానికి కేటాయించాలని సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న రీజినల్ కోఆపరేటివ్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ ఎల్. యాకూబ్, స్పెషల్ క్యాడర్ డిప్యూటీ రిజిస్ట్రార్ బి. సంజీవ్ రెడ్డి ధ్యానం ప్రయోజనాలను వివరించి, విద్యార్థులతో ప్రత్యక్షంగా ధ్యాన సాధన చేయించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఆర్. కల్యాణి, అధ్యాపకురాలు జ్యోష్ణ, ఇతర అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాక్షరి నామస్మరణలతో మార్మోగిన భవానీ శంకరాలయం వైభవంగా లక్ష రుద్రాక్ష పూజ, మహన్యాసపూర్వక రుద్రాభిషేకం..

### వేలాదిగా తరలివచ్చిన భక్తులు... పంచామృతాలు, జలాలతో అభిషేకాలు....”



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఓం నమశివాయ అనే పంచాక్షరి నామస్మరణలతో భవానీ శంకరాలయం. మార్మోగింది. కార్తీక మాసోత్సవాలలో భాగంగా నగరంలోని రంగశాయిపేటలోని చారిత్రక భవానీ శంకరాలయంలో సోమవారం లక్ష రుద్రాక్ష పూజను వైభవంగా నిర్వహించారు. హిమాలయాలు, కాశీల నుండి ఏక ముఖ నుండి ఏకాదశ ముఖములు కల్గిన ఒక లక్ష ఎనమిది రుద్రాక్షలను తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేసి భవానీ శంకరుడికి అభిషేకించారు: ఈ సందర్భంగా ఆలయ పూజారి శివపురం. శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణులు ఆలయంలో లక్ష రుద్రాక్షలతో పాటు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం పూజలను నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యవచనం, అంకురారోపణ, రుత్విక్‌కరణం, ద్వాదశ జ్యోతిర్లింగ మండపారాదన పూజలు నిర్వహించారు. అనంతరం రుద్రాక్ష ల సంప్రోక్షణ కార్యక్రమం కనుల పండుగగా జరుపుకున్నారు. భవానీ శంకురుడిని రుద్రాక్షలతోఅలంకరించి అర్చనలు చేసి హారతులు పట్టారు. ఈ వైదిక కార్యక్రమాలకు పదుల సంఖ్యలో దం పతులతో పాటు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి భవానీ శంకరుడికి పంచామృతాలు, జలాలలెం అభిషేకించారు. బిల్వార్చనలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రాత్రి ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించి భవానీ శంకురిడిని వేడుకున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ కవి టీ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ వేడుకల్లో ఆలయ ధర్మకర్తలు కొల్లూరి యోగానంద్, శ్రీపాద వ నోహర్, హరిప్రసాద్, రాగి బ్రహ్మానందాచారి, శ్రీకాంత్, కొత్తపల్లి బ్రహ్మచారి, పొడిశెట్టి నరసింహ ప్రసాద్, రఘు, శ్రీనివాస్, చిట్టిమల్ల నాగేశ్వర్ రావు, బేల క్రాంతి సుందర్, గీసగోని సామ్రాట్, దినేష్, పెండ్యాల భరత్, నివేల రంజిత్, శ్రీపాద ప్రణయ్, చిట్ల రాజేష్, రావుల రాజు, మహేష్, గోగికార్ శారద, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన.

### వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బేతి అశోక్ బాబు.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థకు భూమి, నిధులు కేటాయించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి.తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ ప్రతాప్ శుక్లా ని వరంగల్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బేతి అశోక్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గవర్నర్ కి పుష్పగుచ్ఛం అందజేసి, వరంగల్ జిల్లా ప్రత్యేకతను చాటిచెప్పే చేనేత వస్త్రాలతో రూపొందించిన కార్పెట్ మరియు టవల్‌ను షీల్డ్ అందజేసి ఘనంగా సత్కరించారు.అనంతరం వరంగల్ జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తృతం చేయడానికి సంస్థకు అవసరమైన స్థలాన్ని (ల్యాండ్) మరియు తగిన నిధులను కేటాయించాలని రక్త నిధి సేకరణలో భాగంగా గ్రామాలలో మండలాలలో వార్డు సభ్యులను సర్పంచ్లను ఎంపీటీసీలను జడ్పిటిసి లను సంవత్సరంలో ఒకసారి రక్త నిధి సేకరణలో భాగస్వామ్యం చేయాలని గవర్నర్ గారిని బేతి అశోక్ బాబు విజ్ఞప్తి చేశారు. దీనివల్ల జిల్లాలో పేదలకు, నిరుపేదలకు, బాధితులకు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని వివరించారు.అదేవిధంగా వరంగల్ జిల్లాలోని హ్యాండ్లూమ్ రంగానికి ప్రసిద్ధి చెందిన కొత్తవాడ, శాంపేట ప్రాంతాల చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గవర్నర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. చేనేత కార్మికుల జీవనోపాధిని కాపాడేందుకు, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని వారిని ఆదుకోవాలని కోరారు.ఈ సందర్భంగా గవర్నర్ గారు వరంగల్ జిల్లా అభివృద్ధి, రెడ్ క్రాస్ సేవలు, చేనేత కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ దాన కిషోర్, ఐఏఎస్, రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు, వీజ నాడం శాంతి కుమార్ అభయ ఫౌండేషన్ ప్రతినిధి బాలచంద్ర రెడ్ క్రాస్ యూత్ వింగ్ ప్రతినిధి బేతి సాయి తదితరులు పాల్గొన్నారు.వరంగల్ జిల్లాలో రెడ్ క్రాస్ సేవల విస్తరణతో పాటు, స్థానిక చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా బేతి అశోక్ బాబు తెలిపారు.

## ఏజెంట్ల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

### లియాఫీ 1964 వరంగల్ డివిజన్ అధ్యక్షుడు పులి సుధాకర్ గౌడ్.

### కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ఘనంగా వరంగల్-2 బ్రాంచ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం.




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫీ 1964) వరంగల్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్(వరంగల్ 2) నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం మండలంలోని ప్రసిద్ధ కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ నూతన అధ్యక్షుడు ఆకుల కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి యూనియన్ వరంగల్ డివిజన్ అధ్యక్షుడు పులి సుధాకర్ గౌడ్, కోశాధికారి ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా వరంగల్ 2 బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ పి. హనుమంతు, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.:ఈ సందర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ హనుమంతు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఎల్ఐసీ ఏజెంట్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఎల్ఐసీ సేవలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లి ప్రతి కుటుంబానికి బీమా రక్షణ కల్పించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏజెంట్లు తమ వ్యాపార నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తప్పనిసరిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్ అధ్యక్షుడు పులి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ఆల్ ఇండియా స్థాయిలో లియాఫీ 1964 యూనియన్ ఎల్ఐసీ ఏజెంట్ల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. ఏజెంట్లకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తమ వ్యక్తిగత వ్యాపారాభివృద్ధితో పాటు యూనియన్ బలోపేతానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఐకమత్యమే మహాబలమని, ఏజెంట్లందరూ ఒకే తాటిపైకి వచ్చి సంఘటితంగా పనిచేస్తే ఎలాంటి సమస్యనైనా సమర్థవంతంగా పరిష్కరించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఏజెంట్ల మధ్య పరస్పర సహకారం, సమన్వయం, ఐక్యత ఎంతో అవసరమని తెలిపారు. బ్రాంచ్ పరిధిలో అధిక సంఖ్యలో ప్రైమరీ సభ్యత్వాలను నమోదు చేయించి యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని కోరారు. అనంతరం నూతన బ్రాంచ్ అధ్యక్షుడు ఆకుల కుమారస్వామి, కార్యదర్శి దురిశెట్టి సంతోష్ కుమార్, కోశాధికారి డోలి కోటేశ్వర్ లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఏజెంట్ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్-2 బ్రాంచ్ పరిధిలో లియాఫీ 1964 యూనియన్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఏజెంట్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అలాగే కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు, విశిష్ట అతిథులను నూతన కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జోనల్ నాయకులు మల్లాడి రాజిరెడ్డి, డివిజన్ రెసిడెంట్ సెక్రటరీ పబ్బ రాజా శ్రీనివాసరావు, డివిజన్ మీడియా కన్వీనర్ ఆవునూరి కుమారస్వామి, నూతన కమిటీ సభ్యులు కంది ప్రభాకర్, రఘునారెడ్డి, ఇంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వీరస్వామి, రాజు, శ్రవణ్ కుమార్, సత్యనారాయణ, రాజేందర్, రమేష్, ప్రకాష్, మహేందర్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వాసు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి ఆలయ ద్వార స్థాపన మహోత్సవంలో పాల్గొన్న.

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
ఆత్మకూరు మండలంలోని నీరుకుల్ల గ్రామంలో శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ద్వార స్థాపన మహోత్సవ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేవాలయాలు ఆధ్యాత్మికతకు, భక్తిభావానికి ప్రతీకలని, ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ పరీక్షల కిట్ల కొనుగోలుకు రూ.లక్ష విరాళం.

### -డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి స్వచ్ఛందంగా ముందుకొచ్చిన ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా, డ్రగ్ పరీక్షల నిర్వహణకు అవసరమైన టెస్టింగ్ కిట్ల కొనుగోలు కోసం ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి రూ.లక్ష విరాళంగా అందజేశారు.ఈ మేరకు సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ గారిని కలిసి రూ.లక్ష చెక్కును అందజేశారు.యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటంతో పాటు, డ్రగ్స్ వినియోగిస్తున్న వారిని గుర్తించేందుకు పరీక్షలు నిర్వహించడం, మాదకద్రవ్యాల విక్రయాలకు పాల్పడుతున్న వారిపై నిఘా పెంచడం వంటి చర్యలకు పెద్ద సంఖ్యలో డ్రగ్ టెస్టింగ్ కిట్లు అవసరమని గుర్తించిన ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి సామాజిక బాధ్యతగా స్వచ్ఛందంగా ముందుకొచ్చి తన వంతు సహకారం అందించారు.
ఈ కార్యక్రమానికి చొరవ చూపిన కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డిని పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.డ్రగ్స్ నిర్మూలన కోసం పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలకు సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి సహకారం అందించిన ఇనుగాల వెంకట్రామ్ రెడ్డిని సీపీ అభినందించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యతని, ఈ మహత్తర కార్యక్రమంలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.

## మధ్యము తాగిన ఒకరికి నాలుగు రోజులు జైలు

### శిక్ష ఇతర కేసుల్లో జరిమాన రు.36720/- విధించిన.

### న్యాయాధికారి దాస్యం. రంగనాధస్వామి.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
సోమవారం రోజున నెక్కొండ మండలం గ్రామం ప్రధాన రహదారి యందు అధికంగా మద్యం తాగిన మైకంలో ఒక వ్యక్తిపై నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ జె.శ్రావణ్ కుమార్, ఓ.రాజు, డ్రంక్ డ్రైవ్ లో నెక్కొండ పోలీస్ స్టేషన్ పరిధి తనిఖిలలో దొరికిన వ్యక్తిని నర్సంపేట డివిజన్ పరిధి స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గౌరవ దాస్యం.రంగనాధస్వామి ముందు హాజరు పరచగా నేరారోపణ పరిశీలించి అత్యధికంగా మద్యం సేవించిన వ్యక్తి ని విచారణ చేసి నాలుగు రోజులు జైలుకు జరిమాన విధించినారు, ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ జె.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నెక్కొండ మండల పరిధి గ్రామలలోని రహదారి వెంట పోయే వ్యక్తులకి సూచిస్తూ మద్యం సేవించి రోడ్ల పైకి రావొద్దని మళ్ళీ పునరావృతం కావొద్దని ఈ సందర్భంగా
హెచ్చరిక చేస్తూ వాహన చోదకులు మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు, నెక్కొండ, నర్సంపేట, ఖనాపూర్, దుగ్గొండి పరిది వివిధ కేసులు గేమింగ్ యాక్ట్స్ మూడు ముక్కలాట, ఇతర పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పోలీస్ సిబ్బంది వేరు వేరుగా న్యాయాధికారి ముందు హాజరుపరిచిన నిందుతులు మొత్తం 12 కేసులకి గాను కోర్టులో అపరాధ రుసుము ఒక్కొక్కరికి మొత్తం 36720/- ముప్పది ఆరువేల ఏడువందల ఇరవై రూపాయల రుసుము కట్టినారు, మళ్ళీ మేము తప్పులు చెయ్యము అని ఒప్పుకున్నారు, లేనిచో కఠిన చర్యలు ఉంటాయని న్యాయాధికారి రంగనాధస్వామి హెచ్చరించారు.


# ప్రజా వినతులకు సత్వర పరిష్కారం చూపాలి.

### ప్రజావాణిలో 92 ఫిర్యాదులు

### పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూళ్లను 24 గంటల్లో ఖజానాలో జమ చేయాలి.

### బల్దియా కమిషనర్ టి.వెంకన్న.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన వినతులకు అధికారులు సత్వర పరిష్కారం చూపాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకన్న ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని సంబంధిత విభాగాల అధికారులకు అందజేస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించాలని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, నిర్దిష్ట సమయంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.పన్నుల వసూళ్లు 24 గంటల్లో ఖజానాలో జమ చేయాలి.
బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు వసూలు చేసిన ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులను ఎట్టి పరిస్థితుల్లోనూ 24 గంటల్లోగా మున్సిపల్ ఖజానాలో జమ చేసేలా పర్యవేక్షించాలని కమిషనర్ రెవెన్యూ అధికారులు, శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు.ఇటీవల ఒక వార్డు అధికారి పన్నుల రూపంలో వసూలు చేసిన మొత్తాన్ని మున్సిపల్ ఖజానాలో జమ చేయకుండా వ్యక్తిగత అవసరాలకు వినియోగించిన ఘటన నేపథ్యంలో కమిషనర్ ఈ అంశంపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.ప్రతి రోజు బిల్ కలెక్టర్లు, వార్డు అధికారుల వారీగా వసూలైన పన్నుల వివరాలను సంబంధిత రెవెన్యూ ఇన్స్పెక్టర్లు (ఆర్ఐలు) పరిశీలించాలని, అలాగే జవాన్ల వారీగా వసూలైన ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వివరాలను శానిటరీ ఇన్స్పెక్టర్లు సేకరించి, ఆయా మొత్తాలు ఖజానాలో జమ అయ్యాయో లేదో నిర్ధారించుకోవాలని ఆదేశించారు.పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూళ్లలో పారదర్శకత పాటించాలని, వసూలైన ప్రతి రూపాయి ప్రభుత్వ ఖజానాకు చేరేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం లో ఇప్పటివరకు ఆర్ఐల పరిధిలో వసూలైన పన్నులు, బకాయిలు, జమ చేసిన మొత్తాలకు సంబంధించిన పూర్తి వివరాల రికన్సిలేషన్ డివిజన్ల వారీగా సేకరించి పది రోజుల్లోగా సమర్పించాలని రెవెన్యూ, శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు.



విభాగాల వారీగా స్వీకరించిన ఫిర్యాదులు.

1. టౌన్ ప్లానింగ్ -- 44
2. ఇంజనీరింగ్ -- 28
3. హెల్త్ అండ్ శానిటేషన్ -- 07
4. నీటి సరఫరా -- 04
5. రెవెన్యూ -- 08
6. హార్టికల్చర్ -- 01

మొత్తం -- 92

ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు కమిషనర్ సమ్మయ్య, సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ముఖ్య హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, కార్యదర్శి అనిల్ బాబు, పన్నుల అధికారి రామకృష్ణ, ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలు -- ధరల

### నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం.

### మహిళా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలి.

### ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదాలక్ష్మి డిమాండ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
సోమవారం శివనగర్ వరంగల్ జిల్లా సిపిఐ కార్యాలయం లో.ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా కౌన్సిల్ సమావేశం సుంకరి భవాని అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదాలక్ష్మి హాజరై మాట్లాడుతూ.రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్య ప్రజలు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనిఅన్నారు.నిత్యావసర వస్తువులైన బియ్యం, పప్పులు, వంటనూనెలు, కూరగాయలు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలను నియంత్రించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు.ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను నాణ్యమైన సరుకులుగా ఉచితంగా లేదా సబ్సిడీ ధరలకు అందించాలని, బియ్యం ధరలను తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహిళా సంఘాలు నిరంతరం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మహిళలపై జరుగుతున్న దాడులు, వేధింపులు, వరకట్న వేధింపులు, నిరుద్యోగం, ఉపాధి సమస్యలు, మహిళలకు సమాన హక్కులు వంటి అంశాలపై ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.మహిళల హక్కుల సాధన కోసం భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ.) నిరంతరం ప్రజల పక్షాన నిలబడి




పోరాటాలను మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు.ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని, మహిళల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్ చీఖీ×ఔ జిల్లా ప్రదాన కార్యదర్శి తాళ్ళపల్లి రహేళ ఉదయశ్రి మంజుల షమినా రజిని శ్వేత దూమాల పద్మ చీ లక్ష్మి రాజేశ్వరి లక్ష్మి వినోద సునిత సర్వర్ బి మమత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

### ఎన్టిపిసి రామగుండంలో ప్రత్యేక విక్రేతల అభివృద్ధి కార్యక్రమం..

### ఎన్‌టీపీసీ టెండర్లలో భాగస్వామ్యం పెంచుకోవాలని పిలుపు..

### సమగ్ర అభివృద్ధి, పారదర్శక వ్యాపారానికి ఎన్‌టీపీసీ కృషి..

నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 16రామగుండం ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ మరియు మహిళల యాజమాన్యంలోని సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రత్యేక విక్రేతల అభివృద్ధి కార్యక్రమం (ఎస్‌వీడీపీ) 2026ను ఘనంగా నిర్వహించారు. పారిశ్రామిక రంగంలో వెనుకబడిన వర్గాలు, మహిళా పారిశ్రామికవేత్తలకు వ్యాపార అవకాశాలను కల్పించడం, ఎన్‌టీపీసీ కొనుగోలు ప్రక్రియల్లో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.
కార్యక్రమానికి ఏజీఎం (కమర్షియల్ అండ్ మెటీరియల్స్) రాకేష్ ఆనంద్ స్వాగతం పలికారు. ఎంఎస్ఎంఈ-డీఎఫ్ఓ అసిస్టెంట్ డైరెక్టర్ సుమతి ఎన్., ఎన్ఎస్ఎస్‌హెచ్ఓ హెడ్ ఎస్. సురేష్, డీఐసీసీఐ తెలంగాణ చాప్టర్ హైదరాబాద్ అధ్యక్షుడు సీతారాం సమావేశంలో ప్రసంగించారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ కార్యక్రమాలు, వ్యాపార అవకాశాలను వివరించారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను పారిశ్రామిక, వ్యాపార రంగాల్లో ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వారు నొక్కిచెప్పారు.



సమగ్ర అభివృద్ధికి పారిశ్రామిక భాగస్వామ్యం కీలకం

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్‌టీపీసీ ఈడీ (ఆర్‌అండ్‌టీ) ఫైజ్ తయ్యబ్ మాట్లాడుతూ సమగ్ర అభివృద్ధి సాధనలో ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళల యాజమాన్యంలోని సూక్ష్మ, చిన్న పరిశ్రమలు ఎన్‌టీపీసీ టెండర్లలో చురుకుగా పాల్గొని సంస్థతో తమ వ్యాపార భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు.
కార్యక్రమంలో భాగంగా ఎన్‌టీపీసీ కాంట్రాక్ట్స్ అండ్ మెటీరియల్స్ విభాగానికి చెందిన శివకుమార్ పెనుగొండ, అమన్ పాండే ప్రస్తుత సూక్ష్మ, చిన్న పరిశ్రమల కొనుగోలు విధానం, భవిష్యత్తులో అందుబాటులో ఉండే వ్యాపార అవకాశాలపై సాంకేతిక అవగాహన కల్పించారు.





విక్రేతల నమోదు ప్రక్రియ, బూడిద రవాణా అవకాశాలపై డీజీఎం (విక్రేతల అభివృద్ధి విభాగం) మేడ నాగరాజు వివరించారు. ప్రభుత్వ ఈ-మార్కెట్‌ప్లేస్ (జీఈఎం)లో నమోదు, బిడ్లలో పాల్గొనే విధానంపై జీఈఎం శిక్షకురాలు అహోనా మజుందార్ అవగాహన కల్పించారు. విక్రేతల ఇన్‌వాయిస్ నిర్వహణ వ్యవస్థ (వీఐఎంఎస్)పై డీజీఎం (ఫైనాన్స్) బట్టు కిషన్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత, నైతిక విలువల ప్రాముఖ్యతను ఏజీఎం (విజిలెన్స్) వివరించారు.
అనంతరం నిర్వహించిన ముఖాముఖి చర్చలో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు తమ అభిప్రాయాలు, సందేహాలను వెల్లడించగా, ఎన్‌టీపీసీ అధికారులు వాటికి సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ఎస్సీ, ఎస్టీ, మహిళా పారిశ్రామికవేత్తలకు వ్యాపార అవకాశాలను విస్తరించడం, విక్రేతలతో సంబంధాలను బలోపేతం చేయడం, పారదర్శకమైన పోటీ వాతావరణాన్ని కల్పించడం పట్ల ఎన్‌టీపీసీ రామగుండం తన నిబద్ధతను మరోసారి చాటుకుంది.

## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ నానమ్మ

## కీ.శే. చామల రంగనాయకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి.

నివాళులర్పించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం పాపిరాలగూడెం గ్రామంలో సోమవారం నిర్వహించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నానమ్మ కీ.శే. చామల రంగనాయకమ్మ దశదిన కర్మ, సంస్మరణ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా రంగనాయకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దివంగత రంగనాయకమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు ఆసుపత్రిలో ఉద్యోగులతో చర్చించిన టీఎన్జీవోల సంఘం




కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

టీఎన్జీవోల సభ్యత్వ నమోదు కార్యక్రమం

సభ్యత్వం అంటే పైసల సేకరణ కాదు.గుణగణాలున్న నాయకులను, పోరాటయోధులను సమీకరించడం -- దారం శ్రీనివాసరెడ్డి..కరీంనగర్‌లోని మాతా శిశు ఆసుపత్రిలో సోమవారం భోజన విరామ సమయంలోటీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నర్సింగ్ ఆఫీసర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్లకు సభ్యత్వాలనుఅందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీఎన్జీవోల సంఘంలో సభ్యత్వం అంటే కేవలం పైసల సేకరణ కాదు... గుణగణాలున్న ఉద్యోగులను, నిబద్ధత కలిగిన నాయకులను, హక్కుల కోసం పోరాడే పోరాటయోధులను సమీకరించడం. ఎనిమిది దశాబ్దాల ఘన చరిత్ర కలిగిన టీఎన్జీవోల సంఘం ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ, విషజ్వరాలు ప్రబలిన సమయంలోనూ తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజలకు వైద్య సేవలందించిన మహోన్నత సేవకులని కొనియాడారు. ఏ ఆపద వచ్చినా కంటికి రెప్పలా, కడుపులో పెట్టుకొని కాపాడుకునే బాధ్యత టీఎన్జీవోల సంఘానిది. విధి నిర్వహణలో ఎవరైనా ఆటంకాలు కలిగించినా, ప్రభుత్వపరంగా మీకు రావాల్సిన హక్కులకు భంగం కలిగినా, మీ వెనుక జిల్లా, రాష్ట్ర సంఘం అండగా నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడుతుందని భరోసా ఇచ్చారు.అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. సంఘం పేరును ఉపయోగించి ఎవరూ అవాంఛనీయ కార్యకలాపాలకు పాల్పడరాదని, సంఘం ప్రతిష్ఠలను కాపాడటం ప్రతి సభ్యుడి బాధ్యతని స్పష్టం చేశారు.మీ సేవలకు సమాజం అండగా నిలవాలి, మీ హక్కులకు సంఘం అండగా నిలుస్తుంది అని దారం శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, నాయకులు కమలాకర్, లవకుమార్, కరుణాకర్, నారాయణ, గుండ రాజేష్ బండ అన్వేష్,ప్రకాశం రాహేల్,రాజేష్,దిలీప్, ఉదయ్,సరోజ,రాధిక, షెర్లీ ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా గడ్డం ఇందుప్రియ

నాపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పదవి అప్పగించిన నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు: గడ్డం ఇందుప్రియ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా తనను నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా కి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కి గడ్డం ఇందుప్రియ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ...
నాపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా మహిళా కాంగ్రెస్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తాను. పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ, మహిళా సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతాను. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, నాకు అప్పగించిన బాధ్యతకు పూర్తి న్యాయం చేస్తానని, కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా విధేయతతో పనిచేస్తానని గడ్డం ఇందుప్రియ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో, టిపిసిసి ఎస్సీ సెల్ మహిళా కార్యదర్శి, పిడుగు మమత, మున్సిపల్ కౌన్సిలర్, తాటి లావణ్య, మాజీ కౌన్సిలర్లు, సుగుణ, రంగ మాధవి, నిత్య,శిరీష, గీత, సంధ్య, రత్నమాల, పూర్ణిమ, లలిత, కవిత, ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం..

పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు..

ముగ్గురు లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం..

ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తరఫున శుభాకాంక్షలు తెలిపిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్..





నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : (రామగుండం, నవంబర్ 16రామగుండం నగరంలోని 28వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల చొప్పున మంజూరైన ఆర్థిక సహాయంతో ముగ్గురు అర్హులైన లబ్ధిదారుల కుటుంబాలు నిర్మాణ పనులను ప్రారంభించాయి. లబ్ధిదారుల ఆహ్వానం మేరకు రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్, 28వ డివిజన్ వార్డు అధికారి సంతోష్ నిర్మాణ స్థలాలకు చేరుకుని కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తరఫున లబ్ధిదారుల కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో దోహదపడుతుందని ఈదునూరి హరిప్రసాద్ పేర్కొన్నారు.ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమైన సందర్భంగా లబ్ధిదారుల కుటుంబాలు, వారి బంధుమిత్రులు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌కు, కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం రుణపడి ఉంటామని మనస్ఫూర్తిగా తెలియజేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఈదునూరి హరిప్రసా ద్ అన్నారు. పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో ఆనందాన్ని నింపుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ ఆడబిడ్డ మధుప్రియ కుటుంబానికి బీఆర్ఎస్ అండ..

మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన వ్యాల్ల హరీష్ రెడ్డి..

మధుప్రియ కుటుంబ సభ్యులకు పరామర్శ..

న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని భరోసా..



గోదావరిఖని, నవంబర్ 16 (నిలగిరి వార్త ) తెలంగాణ ఉద్యమ గాయని, ఉద్యమకారిణి మధుప్రియ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం గోదావరిఖనిలోని మధుప్రియ నివాసానికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.
మధుప్రియపై కాంగ్రెస్ పార్టీకి చెందిన సోషల్ మీడియా వ్యక్తి బోడ రాజ్ చేసిన అనుచిత వ్యాఖ్యలతో మనస్తాపానికి గురైన కుటుంబ సభ్యులను హరీష్ రెడ్డి కలిసి ఓదార్చారు. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా వ్యవహరించడం ఏమాత్రం సహించరానిదని పేర్కొంటూ, కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో తన పాటలతో ప్రజల్లో చైతన్యం నింపిన మధుప్రియ తెలంగాణ ఆడబిడ్డ అని, ఆమెపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, కుటుంబ సభ్యులను మానసికంగా వేధించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని అన్నారు. మహిళల గౌరవానికి భంగం కలిగించే ఇలాంటి చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. రానున్న బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేలా పోరాటం చేస్తామని తెలిపారు. మధుప్రియ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హరీష్ రెడ్డి పేర్కొన్నారు.
తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవమే తమ పోరాటమని, మహిళల గౌరవాన్ని కాపాడటం తమ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

# ఐ వీ వై విద్యార్థుల ప్రతిభా విహారం....

ఘనంగా 'టెడ్ ఎడ్ టాక్' గ్రాండ్ ఫినాలే







కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి, వారి ఆలోచనలకు వేదిక కల్పించే లక్ష్యంతో ఐవీవై ( ఐ వి వై) హైస్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'టెడ్ ఎడ్ టాక్' (టి ఈ డి ఈ డి టాక్ ) గ్రాండ్ ఫినాలే ఘనంగా జరిగింది. కరీంనగర్ ముకరంపుర సర్కస్ గ్రౌండ్ (జ్యోతిబా ఫూలే గ్రౌండ్) సమీపంలోని హోటల్ మైత్రి వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ అద్భుతమైన భావవ్యక్తీకరణతో ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్‌మెంట్ సౌత్ రీజినల్ మేనేజర్ జి.ఆర్.ఎస్. సుధాకరన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐవీవై పాఠశాల చైర్మన్ పసుల మహేష్, కో-చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి సుధాకరన్ మాట్లాడుతూ.. విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకూడదని, విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచనలు, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు టెడ్ ఎడ్ టాక్ వంటి వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఆలోచనలను సమాజం ముందు ధైర్యంగా వ్యక్తపరచడం అభినందనీయమని ప్రశంసించారు.
పాఠశాల చైర్మన్ పసుల మహేష్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ఐవీవై పాఠశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. పాఠ్యాంశాలతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థులకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారని వివరించారు.
ఈ కార్యక్రమంలో వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణలు, స్ఫూర్తిదాయక అంశాలపై అనర్గళంగా ప్రసంగించి ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. వేదికపై వారి ఆత్మవిశ్వాసం, స్పష్టమైన భావవ్యక్తీకరణ అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# చలాన్ ఒకరికి.. ఫోటో మరొకరిది!

తప్పును ప్రశ్నించిన వాహనదారుడిపై ఎస్సై జులుం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరంగల్ సబ్ డివిజన్ పరిధిలో ఓ పోలీస్ స్టేషన్ పరిధిలోన్ని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసుల నిర్లక్ష్యం, ఓ ఎస్సై దురుసు ప్రవర్తన స్థానికంగా తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఇటీవల నిర్వహించిన వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడిన ఓ వ్యక్తికి చలాన్ విధించిన పోలీసులు.. అందులో వాహనం నెంబర్ అతడిదే నమోదు చేసి, ఫోటో మాత్రం వేరొక ద్విచక్ర వాహనానిది జతచేశారు. ఈ క్రమంలో సదరు వాహనదారుడు కోర్టుకు హాజరుకాగా.. చలాన్ ఆధారాలు సరిపోలకపోవడంతో కోర్టు కానిస్టేబుల్ అతడిని వెనక్కి పంపారు.
ఇదే విషయంపై బాధితుడు సదరు ఎస్సైని కలిసి, "నేను మద్యం సేవించిన మాట వాస్తవమే కానీ, నా బండికి బదులు వేరే బండి ఫోటో తీసి చలాన్ వేశారు" అని వివరించే ప్రయత్నం చేశాడు. అయితే, తన తప్పును సరిదిద్దుకోవాల్సిన ఆ అధికారి.. "నీ బండి దగ్గర కాకుండా వేరే బండి దగ్గర ఎందుకు నిలబడ్డావు?" అంటూ బాధితుడిపైనే ఎదురుదాడికి దిగడమే కాకుండా, 'నీ సంగతి చెప్తా ఆగు' అంటూ తీవ్ర పదజాలంతో బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

విధి నిర్వహణలో ఇష్టారాజ్యంగా వ్యవహరించడం, స్టేషన్ పరిధిలో తానే సుప్రీం అన్నట్లుగా ప్రవర్తించడం సదరు ఎస్సైకి పరిపాటిగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు.
కేవలం వాహనాల తనిఖీల్లోనే కాకుండా, న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల కూడా సదరు అధికారి తీవ్ర వివక్షతో, దురుసుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సదరు ఎస్సై తీరుపై విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా

సమస్యలు పరిష్కారం కాకపోతే డిసెంబర్ ఒకటిన చలో ఢిల్లీ

సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: ఆశా వర్కర్ల కి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నాలో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల పట్ల మొండి వైఖరి అవలంబిస్తుందని వెంటనే వారి సమస్యలను పరిష్కరించి 26వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమాజంలో ఆశా వర్కర్ల పాత్ర గణనీయమైనదని కానీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేస్తామని పని భద్రత కల్పిస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని హామీ ఇచ్చి మ్యానిఫెస్టోలో పెట్టిన తర్వాత కూడా ప్రభుత్వం ఈ హామీలను మర్చిపోయిందని కావున వెంటనే ఇచ్చిన హామీలపై నిలబడి పరిష్కారం చేయాలని లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇందిరా, రాజశ్రీ నాయకులు మమత , ప్రమీల, లలిత, భాగ్యలక్ష్మి, వరలక్ష్మి, భాగ్య,యశోద, నాగమణి, గంగమణి, స్వప్న, కృష్ణవేణి, లతా, అనిత, విజయ, సుమలత, మంజుల, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ సోమవారం నాడు జుక్కల్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లలోని రికార్డులు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, సిసిటిఎన్ఎస్ పనితీరు, స్టేషన్ పరిసరాలు, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి విధుల నిర్వహణ, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు ఉన్నా, సమస్యలు ఎదురైనా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వహిస్తూ, క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. విధి నిర్వహణతో పాటు వ్యక్తిగత ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ నిర్వహించే రోల్‌కాల్‌లో సిబ్బందికి విధుల నిర్వహణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించే అంశాలపై తగిన సూచనలు ఇవ్వాలని తెలిపారు. రోల్‌కాల్‌ను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ సిబ్బందిలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదుపై బాధ్యతాయుతంగా స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించాలని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్, లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నేరాల నియంత్రణలో భాగంగా బీట్ సిస్టమ్‌ను మరింత పటిష్టం చేయాలని, గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని తెలిపారు. బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాలతో నిరంతరం గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు పోలీసుల ఉనికి కనిపించేలా విజిబుల్ పోలీసింగ్ పెంచాలని ఆదేశించారు. ప్రజలకు ప్రజలకు అవసరమగు విషయాలలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో సమన్వయంతో పనిచేస్తూ మెరుగైన పోలీస్ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ ఆకస్మిక తనిఖీలలో జిల్లా ఎస్పీ తో పాటు బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి, బిచ్కుంద సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, జుక్కల్ ఎస్ఐ మురళి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేడిపల్లి సెంటర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. కూరగాయల వ్యాపారి మృతి!

తెల్లవారుజామున రోడ్డు దాటుతుండగా లారీ ఢీ..

తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో కన్నుమూత..

సీతానగర్‌కు చెందిన భూపతి సాయికుమార్ (50) మృతి.. కుటుంబంలో విషాదఛాయలు..



నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 16:
తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదం ఓ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. నిత్యం కూరగాయల వ్యాపారంతో జీవనం సాగించే ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. మేడిపల్లి సెంటర్ వద్ద రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.
వివరాల్లోకి వెళితే.. గోదావరిఖని సీతానగర్‌కు చెందిన భూపతి సాయికుమార్ (50) కూరగాయల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ నెల 15వ తేదీ తెల్లవారుజామున సుమారు 5:40 గంటల సమయంలో మేడిపల్లి సెంటర్ వద్ద రోడ్డు దాటుతుండగా, కరీంనగర్ నుంచి గోదావరిఖని వైపు వస్తున్న లారీ ఆయనను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయికుమార్ తీవ్ర గాయాలపాలయ్యారు.
ప్రమాదాన్ని గమనించిన స్థానికులు ఆయనను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు చికిత్స అందించారు. అయితే, పరిస్థితి విషమించడంతో అదే రోజు రాత్రి చికిత్స పొందుతూ సాయికుమార్ తుదిశ్వాస విడిచారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.
లారీ డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని మృతుడి భార్య భూపతి పద్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు ఎన్‌టీపీసీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ ఆధ్వర్యంలో ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో 797 మందికి నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ల పంపిణీ

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.సోమవారం కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్లను లబ్ధిదారులకు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 797 నూతన పెన్షన్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ, ఒంటరి మహిళలు తదితర విభాగాల్లో అర్హత కలిగిన వారికి ఈ పెన్షన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన, కుటుంబ పోషణకు ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితుల్లో ఉన్న పేదలకు పెన్షన్ ఒక ఆర్థిక భరోసాగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్నవారు, భర్తను కోల్పోయిన మహిళలు, అంగవైకల్యంతో జీవనం సాగిస్తున్న వారు, ఒంటరి మహిళలు గౌరవప్రదంగా జీవించేందుకు ప్రభుత్వం అందించే పెన్షన్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే 797 పెన్షన్లు మంజూరు కాగా, మరో 200కు పైగా వినతిపత్రాలు తమకు అందాయని షబ్బీర్ అలీ తెలిపారు. ఈ దరఖాస్తులను సంబంధిత అధికారులతో పరిశీలింపజేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన ఒక్క లబ్ధిదారుడు కూడా సంక్షేమ పథకాల నుంచి దూరం కాకూడదన్నదే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు.
తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి అనే రెండు లక్ష్యాలతో ముందుకు సాగుతోందని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ, పేద కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న మహాలక్ష్మి పథకం, పేదలకు రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇల్లు లేని నిరుపేదలకు గృహ వసతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సహాయం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా వివిధ వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని వివరించారు. అలాగే మహిళల ఆర్థిక స్వావలంబనకు స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం, పేద కుటుంబాలకు వైద్య సేవలు చేరువ చేయడం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని షబ్బీర్ అలీ తెలిపారు. విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడం, పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అమృత్ పథకం కింద రూ.93 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం, చెరువుల అభివృద్ధి, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదలకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు.ప్రజలకు సంక్షేమ పథకాలతో ఆర్థిక భద్రత కల్పిస్తూనే, భవిష్యత్ తరాలకు మెరుగైన విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన పేదలకు చేరినప్పుడే దాని లక్ష్యం నెరవేరుతుందని షబ్బీర్ అలీ అన్నారు.
పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారులు వాటిని తమ నిత్యావసరాలకు, మందులు, ఇతర జీవన అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, కామారెడ్డి పట్టణ అభివృద్ధికి మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్, ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేణి సందీప్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామ్మోహన్, మాజీద్, వాజిద్,భూపతి, అంజద్, నిట్టు వెంకట్రావు, గంప ప్రసాద్, అజ్మత్, ఖదీర్, ఉరుదొండ ప్రవీణ్, సంతోష రావు, భరత్ టింకు, వడ్ల సురేష్, సోఫియాన్, డేవిడ్, అనిరుద్, అధికారులు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లల ప్రజావాణికి విశేష స్పందన

148 ఫిర్యాదులు స్వీకరణ




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, కామారెడ్డి ద్వారా నిర్వహించిన “పిల్లల ప్రజావాణి” కార్యక్రమానికి పిల్లల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 148 ఫిర్యాదులు, వినతులు స్వీకరించడం జరిగింది.బాలలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై పిల్లలు తమ ఫిర్యాదులను అందజేశారు. స్వీకరించిన 148 ఫిర్యాదులను సంబంధిత అంశాల వారీగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, బాలలకు సంబంధించిన సమస్యలను ఎవరైనా నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచించారు.
బాలల రక్షణ, సంక్షేమం మరియు హక్కుల పరిరక్షణ కోసం జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని, బాలల సమస్యల పరిష్కారంలో ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సంబంధిత శాఖల అధికారులు భాగస్వాములు కావాలని కోరారు.

# డాక్టర్ బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గురువు ప్రవచన కార్యక్రమం విజయవంతం చేయాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
స్వామి అయ్యప్ప సేవా సంఘం శ్రీ అయ్యప్ప అన్న ప్రసాద సేవ సమితి హిందూ బంధువుల ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయ అధ్యక్షుడు నస్కంటి శ్రీనివాస్, ఉదయ్ గురు స్వామి మాట్లాడుతూ ఈనెల 18 తేదీ బుధవారం 19 తేదీ గురువారం రోజున డాక్టర్ బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గురువు ప్రవచనం ఉన్నాయని 18 తేదీ బుధవారం రోజు గోమాత వైభవం పై ప్రవచనం,19 తేదీ గురువారం రోజున కార్తీకమాస వైభవంపై ప్రవచనం ఉంటుందని హిందూ బంధువులు శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్లో జరిగే 6 గంటల నుండి 8 గంటల వరకు రెండు రోజులపాటు ప్రతిరోజు రెండు గంటల పాటు ప్రవచనం ఉంటుందని అనంతరం అల్పాహారం ఉందని హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని చాగంటి కోటేశ్వరరావు గురువు ప్రవచనం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ అధ్యక్షుడు నస్కంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోని శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నం రమేష్, అన్నదాన సేవా సమితి అధ్యక్షుడు రాజేందర్, నూకల ఉదయ్, పేపర్ శీను, మోటూరి శ్రీకాంత్, కుంభాల రవి యాదవ్, చాట్ల రాజేశ్వర్ చలివేరి మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు మోకాళ్లపై నిరసన తెలిపిన కార్మికులు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు రెండవ రోజు సందర్భంగా మోకాళ్లపై నిరసన తెలిపిన కార్మికులు, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు సుప్రీంకోర్టు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా ఆస్పత్రి కార్మికులు, సెక్యూరిటీ గార్డ్, పేషెంట్ కేర్, శానిటేషన్ కార్మికులకు కనీస వేతనాలు రూ.26,000 ఇవ్వాలని రెండో రోజు ఆసుపత్రి ముందు మోకాలపై నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు పి.బాలరాజు, మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు దశరథ్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు అవుతున్న కనీస వేతనాలు లేక గత కాంట్రాక్టర్ వేతనాలతో ప్రభుత్వాలు కొనసాగిస్తున్నారని ఇప్పటికైనా నూతన టెండర్లలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంటాక్ట్ విధానాన్ని రద్దుచేసి కార్మికులకి వేతనం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు, లేని యెడల సుప్రీంకోర్టు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు పి.బాలరాజు, మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎల్.దశరథ్ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆసుపత్రి కార్మికులు ఈ కార్యక్రమంలో సునీత. పా జియా. రాములు నర్సింలు లక్ష్మి రఫిక్ రజిత వాసవి సత్యం రాజయ్య పద్మ వెంకటలక్ష్మి సావిత్రి దశరథ్ గంగాధర్ కనక లక్ష్మి విజయ పద్మ స్రవంతి భాస్కర్ సావిత్రి సతీష్ అర్జున్ పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

**రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పిలుపు**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 11 నుండి 22 వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ, ప్రచారం, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై ఈ రోజు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఈ మేరకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, వైస్ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి, కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకట్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహించే ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో క్రీడా పోటీలను ప్రత్యక్షంగా వీక్షించి క్రీడాకారులను ప్రోత్సహించాలని సూచించారు. తద్వారా యువతలో క్రీడల పట్ల ఆసక్తి, క్రీడా స్ఫూర్తి మరింత పెంపొందుతాయని తెలిపారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, యువతలో క్రీడా సంస్కృతిని పెంపొందించేందుకు విద్యాశాఖ, క్రీడాశాఖ, ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంత్రి కోరారు.

# కామారెడ్డి మెడికల్ కాలేజీ అభివృద్ధికి రూ.24.40 కోట్ల నిధులు మంజూరు మరియు తెలంగాణ పబ్లిక్ స్కూల్ కొరకు 10 కోట్లు మంజూరు

**వైద్య విద్య, మౌలిక సదుపాయాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు**

**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**









కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.24 కోట్ల 40 లక్షల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ వెల్లడించారు.మెడికల్ కాలేజీలో చేపట్ట నున్న అభివృద్ధి పనులు, అదనపు మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వివరాలను ఆయన సోమవారం కాలేజీ ప్రాంగణ ంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు.తెలంగాణ ప్రభుత్వం జీవో నంబర్ 175, హెచ్ఎండిఎఫ్ డబ్ల్యూ (సి2) ద్వారా ఈ నిధులను మంజూరు చేసిందని తెలిపారు. మెడికల్ కాలేజీ భవనాలు, బాలుర మరియు బాలికల వసతి గృహాలు, వంటశాల, డైనింగ్ హాల్, ప్రిన్సిపల్ క్వార్టర్స్, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, కాంపౌండ్ వాల్ తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ నిధులను వినియోగించనున్నట్లు వివరించారు.
ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ...
కామారెడ్డి మెడికల్ కాలేజీ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, వైద్య విద్యను బలోపేతం చేయడంతో పాటు సామాన్య, పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.మెడికల్ కాలేజీకి మంజూరైన రూ.24.40 కోట్లతో పలు కీలక అభివృద్ధి పనులు చేపట్టనున్నామని తెలిపారు.

రూ.24.40 కోట్ల నిధులతో చేపట్టనున్న పనుల వివరాలు:
సివిల్ వర్క్స్: మెడికల్ కాలేజీ, బాలుర మరియు బాలికల హాస్టళ్లు, కిచెన్, డైనింగ్ హాల్, ప్రిన్సిపల్ క్వార్టర్స్‌కు సంబంధించిన సివిల్ పనులకు రూ.84 లక్షల 96 వేలు కేటాయించారు.
వాటర్ సప్లై, శానిటరీ పనులు: మెడికల్ కాలేజీ, బాలుర మరియు బాలికల హాస్టళ్లు, కిచెన్, డైనింగ్ హాల్, ప్రిన్సిపల్ క్వార్టర్స్‌లో నీటి సరఫరా, పారిశుద్ధ్య సదుపాయాల కోసం రూ.21 లక్షల 57 వేలు కేటాయించారు.రోడ్లు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలు: ఎం సి డబ్ల్యూ రోడ్లు, వాటర్ డ్రైనేజీ, సంపు, మిషన్ భగీరథ కనెక్షన్, 33 కేవీ విద్యుత్ లైన్ షిఫ్టింగ్, 700 ఆర్ఎంటీ కాంపౌండ్ వాల్, బీటీ రోడ్డు నిర్మాణం తదితర పనులకు రూ.1 కోటి 10 లక్షలు కేటాయించారు.
ఎలక్ట్రిఫికేషన్, ఎలక్ట్రో మెకానికల్ సర్వీసెస్: విద్యుత్ సదుపాయాలు, ఎలక్ట్రికల్ మరియు మెకానికల్ సంబంధిత పనులకు రూ.17 లక్షల 78 వేలు కేటాయించారు.
ఎల్ ఎస్ ప్రొవిజన్స్ సివిల్ వర్క్స్: అదనపు సివిల్ పనుల కోసం రూ.1 కోటి 9 లక్షలు కేటాయించారు.అమ్యూనిటీస్, ఎల్ ఎస్ ప్రొవిజన్స్: సివిల్ వర్క్స్, వాటర్ సప్లై, శానిటరీ పనులకు రూ.1 కోటి 10 లక్షలు కేటాయించారు.లిఫ్ట్ సదుపాయాలు: మెడికల్ కాలేజీలో రెండు లిఫ్టుల ఏర్పాటు సహా వివిధ అదనపు అభివృద్ధి పనులను కూడా ఈ నిధులతో చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి కామా రెడ్డి ప్రజల తరఫున, మెడికల్ కాలేజీ విద్యార్థులు, అధ్యా పకులు మరియు వైద్య సిబ్బంది తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని షబ్బీర్ అలీ పేర్కొ న్నారు.కామారెడ్డి మెడికల్ కాలేజీ రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన వైద్య విద్యా సంస్థగా ఎదుగుతోందని, దీనికి అదనంగా 32 పీజీ సీట్లు మంజూరు కావడం ఎంతో సంతోషకరమైన విషయమని షబ్బీర్ అలీ అన్నారు. పీజీ సీట్ల మంజూరుతో వైద్య విద్యలో ఉన్నత చదువులకు మరిన్ని అవకాశాలు లభించడంతో పాటు, భవిష్యత్తులో నిపుణులైన వైద్యులను తయారు చేయడానికి ఈ కాలేజీ వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కామారెడ్డి మెడికల్ కాలేజీ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహ కరిస్తుందని, అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పిస్తుందని స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి భోజనం అందించాలి.
ఈ సందర్భంగా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, బోధనా సిబ్బంది, సంబంధిత అధికారులకు షబ్బీర్ అలీ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.
విద్యార్థులకు కేవలం నాణ్యమైన విద్యను అందిం చడమే కాకుండా, వారి ఆరోగ్యం, సంక్షేమం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన మరియు పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని కోరారు. “ఈరోజు మనం విద్యార్థులకు అందించే విద్య, సదుపాయాలు, మంచి భోజనం వారి భవిష్యత్తుకు పునాది అవుతాయి. ఇక్కడ చదువుకునే విద్యార్థులు రేపు దేశానికి సేవ చేసే వైద్యులుగా ఎదగాలి. పేద ప్రజలకు అండగా నిలిచే నిబద్ధత కలిగిన వైద్యులుగా వారు తయారవ్వాలి. అందుకు కాలేజీ యాజమాన్యం, బోధనా సిబ్బంది సమష్టిగా కృషి చేయాలి” అని ఆయన పేర్కొన్నారు.

త్వరలో క్రిటికల్ కేర్ సెంటర్, మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ ప్రారంభం
కామారెడ్డి వైద్య రంగ అభివృద్ధికి మరో ముందడుగుగా త్వరలోనే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ద్వారా క్రిటికల్ కేర్ సెంటర్, మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని షబ్బీర్ అలీ వెల్లడించారు. ఈ రెండు వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తే అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు మెరుగైన చికిత్స అందించడంతో పాటు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ముఖ్యంగా పేద కుటుంబాలు అత్యవసర వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. కామారెడ్డి మెడికల్ కాలేజీని మరింత అభివృద్ధి చేసి, అన్ని రకాల వైద్య సేవలు అందించే స్థాయికి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని, కాలేజీ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. కామారెడ్డి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, వైద్య విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్, ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేనీ సందీప్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామ్మోహన్, మాజీద్, వాజిద్,భూపతి, అంజద్, నీట్టు వెంకట్రావు, గంప ప్రసాద్, ఉరదండ ప్రవీణ్, సంతోష రావు, భరత్ టింకు, సోఫియాన్, డేవిడ్, వడ్ల సురేష్, అనిరుద్, అజ్మత్, ఖదీర్, అధికారులు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫరీద్‌పేట్ సర్పంచ్ ని శాశ్వతంగా పదవి నుండి తొలగించాలని కలెక్టరుకు ఫిర్యాదు

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన ఫరీద్‌పేట్ వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు**

**- 4 లక్షలకు పైగా డూప్లికేట్ బిల్లుల కుంభకోణంలో జైలుపాలైన సర్పంచ్**

**- సర్పంచ్‌పై 10 క్రిమినల్ కేసులు రికార్డులు సీజ్ చేయాలని డిమాండ్.**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్‌పేట్ గ్రామ పంచాయతీలో అవినీతికి నిలయంగా మారిన, డూప్లికేట్ బిల్లుల కేసుల్లో రిమాండ్‌కు వెళ్లిన సర్పంచ్ జీడిపల్లి నర్సింహారెడ్డిని తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018లోని సెక్షన్ 37(5) ప్రకారం తక్షణమే సస్పెండ్ చేయాలని, అలాగే సెక్షన్ 37(1) కింద శాశ్వతంగా పదవి నుండి తొలగించాలని కోరుతూ ఫరీద్ పేట్ గ్రామ వార్డు సభ్యులు, బాధితులు మరియు గ్రామస్థులు సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా బాధితులు మరియు గ్రామస్థులు మాట్లాడుతూ.. సర్పంచ్ జీడిపల్లి నర్సింహారెడ్డి ప్రజాధనాన్ని దోచుకోవడమే కాకుండా, మహిళా ప్రజాప్రతినిధులు మరియు వార్డు సభ్యులపై భౌతిక దాడులు, హత్య బెదిరింపులకు పాల్పడుతున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఆయన వైస్ ఎంపీపీగా పనిచేసిన కాలంలో భార్య పేరుతో డూప్లికేట్ బిల్లులు పెట్టి ?4,05,036/- ప్రభుత్వ నిధులను అక్రమంగా క్లెయిమ్ చేసినట్లు విచారణలో తేలిందని తెలిపారు. ఈ కుంభకోణంలో మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించి జైలుకు తరలించారని గుర్తుచేశారు.
ప్రస్తుత సర్పంచ్‌గా కూడా నిబంధనలకు విరుద్ధంగా ?4,35,282/- నిధులు దుర్వినియో గం చేయడంతో డీఎల్‌పీవో విచారణలో తేలిందని, దీనిపై కలెక్టర్ ఉత్తర్వులు ద్వారా ఆయన చెక్ పవర్ ఆంక్షలకు గురయ్యారని పేర్కొన్నారు. అంతేకాకుండా 2024 నుండి ఇప్పటివరకు ఆయనపై 3 జిల్లాలలో ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ అక్రమాలు, మూగజీవాలపై క్రూర త్వం, మహిళా వార్డు సభ్యులపై దాడులు, అసభ్య పదజాలంతో దూషించడం వంటి ఏకంగా 10 క్రిమినల్ కేసులు నమోదయ్యాయని వారు వినతిపత్రంలో వివరించారు.

రిమాండ్ ముగిసి బెయిల్‌పై బయటకు వస్తే గ్రామ పంచాయతీ రికార్డులు, ఎం-బుక్స్ మరియు కీలక ఆధారాలను ధ్వంసం చేసే ప్రమాదం ఉందని, సాక్షులకు ప్రాణహాని ఉందని వాపోయారు. వెంటనే స్పందించి సర్పంచ్‌ను సస్పెండ్ చేయడంతో పాటు, పంచాయతీ రికార్డులన్నింటినీ సీజ్ చేసి చట్టబద్ధమైన పాలనను పునరుద్ధరిం చాలని వారు జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫరీద్‌పేట్ గ్రామ వార్డు సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

Printed by HAMARA WARANGAL PRINTERS AND GRAPHICS Published by GUNDLA SRINIVAS on behalf of GUNDLA SRINIVAS, printed at WARANGAL and published at H-NO: 2-55, PEDDAPUR VENKATAPUR MANDAL, PEDDAPUR, WARANGAL, TELANGANA - 506168. editor CHENNA RAMA KRISHNA.9573317147,8096914960